




# ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

## వరంగల్

బుధవారం 7-1-2026 పేజీలు : 10


నేల మన సంపద దాన్ని కాపాడుకోవడమే

## మన భవిష్యత్తు భద్రత

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి జనవరి 06 (ప్రజాజ్యోతి)** ఎ

నేల ఆరోగ్య పరిరక్షణ, పంట దిగుబడుల పెంపు, భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించాలనే లక్ష్యంతో మోడల్ స్కూల్, చౌడారం లో స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భూమి మనకు ఇచ్చిన అపారమైన వనరులలో నేల అత్యంత ముఖ్యమైనదని నేల సారాన్ని కాపాడినప్పుడే వ్యవసాయం సుస్థిరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అధికంగా రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల నేల కాలుష్యం పెరిగి, నేలలోని సహజ సూక్ష్మజీవులు నశిస్తున్నాయని తెలిపారు. నేల సార పరీక్ష చేయించుకోవడం ద్వారా అవసరమైన పోషకాలను మాత్రమే వినియోగించవచ్చని, దీని వల్ల పంట దిగుబడులు పెరగడమే కాకుండా నేల కాలుష్యం కూడా తగ్గుతుందని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ పొలాల నుండి లేదా పరిసర రైతుల ...

మిగతా 9లో...



# తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ నా తండ్రి అని గర్వంగా చెప్పుకుంటా...

**ఉమ్మడి జిల్లాలో అత్యధిక సర్పంచ్ ఉప సర్పంచ్ గెలిపించిన ప్రజలు కార్యకర్తలకు ధన్యవాదాలు**

**రానున్న మున్సిపల్ ఎన్నికలలో మంచి ఫలితాలు సాధిద్దాం**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ : కేటీఆర్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 06 ( ప్రజాజ్యోతి) :** తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని ఆయన నా తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక సర్పంచ్ ఉప సర్పంచ్ సీట్లు గెలిపించిన ప్రజలు, కార్యకర్తలకు ధన్యవాదాలు అని, రానున్న మున్సిపల్ ఎన్నికలలో మంచి ఫలితాలు సాధిద్దాం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం జనగామ పట్టణంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల అభినందన కార్యక్రమం జనగామ శాసనసభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్టేషన్ ఘనపూర్ మాజీ శాసనసభ్యుడు ఉప ముఖ్యమంత్రి రాజయ్య ఆధ్వర్యంలో జరగగా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని మాట్లాడుతూ గోదావరి ఎక్కడుందో తెలియని రేవంత్ రెడ్డి నీళ్ల గురించి కేసీఆర్ కు పాఠాలు చెప్తాడని అన్నారు. భాక్రా నంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందని చెప్తున్నాడని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయిపోయిందని ఎలా ప్రజలను మోసం చేశారో ఆలోచించాలని, రైతుల పరిస్థితులు ఎలా తయారయ్యాయో ఆలోచించాలని, యూరియా కోసం రైతులు చలిలో ఎదురు చూస్తున్నారని, ఎనకటి రోజులు తెస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని అదే రాబందు కాలం రేవంత్ రెడ్డి తెచ్చాడని అన్నారు. తెలంగాణను 60 సంవత్సరాల పాటు రాచిరంపాలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ అనే విషయం మర్చిపోయి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ దుర్మార్గాన్ని, తెలంగాణకు చేసిన ద్రోహాన్ని తన దీక్షతో ప్రాణాలకు తెగించి కొట్లాడి తెలంగాణ సాధించిన కేసీఆర్ పైన అడ్డగోలుగా మాట్లాడుతున్నారని అన్నారు. నదులపై, తెలంగాణపై కనీస అవగాహన రేవంత్ రెడ్డి కి లేదన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో అడ్డగోలుగా హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను రాహుల్ గాంధీ మోసం చేశాడని అన్నారు. ఎకరానికి రైతుబంధు 15000 ఇస్తామని, రైతులతో పాటు కౌలుదారులకు రైతుబంధు ఇస్తామని, ప్రతి పంటకు 500 రూపాయలు అదనపు బోనస్ చెల్లిస్తా అని చెప్పి కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసం చేశారని అన్నారు. మొదటి సంవత్సరమే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన రాహుల్ గాంధీ మాటలు విని ప్రతి ఒక్క నిరుద్యోగి విద్యార్థి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయించారని, చదువుకున్న విద్యార్థులను, నిరుద్యోగులను మోసకారి మాటలతో రెచ్చగొట్టిన వారిని ఏం చేయాలనీ అన్నారు.

మిగతా 4లో...



స్కానింగ్ సెంటర్‌లపై

## నిఘా ఉంచాలి..

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జనవరి 06 (ప్రజా జ్యోతి)**

హనుమకొండ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండ ఉండేందుకు స్కానింగ్ సెంటర్ లపై పటిష్ట నిఘా ఉంచటంతో పాటు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో పి సి పి ఎన్ డి టి

మిగతా 2లో...

# బ్యాంక్ కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించాలి

**డిసిసిబిలో డిసిఓలతో బ్యాంక్ నిర్వహణ తీరు పై సమీక్ష సమావేశం**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ జనవరి 06 (ప్రజా జ్యోతి)**
జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి) కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ లోని డిసిసిబి బ్యాంక్ ను డిసిసిబి చైర్ పర్సన్ హెూదాలో కలెక్టర్ సందర్శించారు. అనంతరం డిసిసిబి బ్యాంక్ పరిధిలోని జిల్లా సహకార శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బ్యాంక్ నిర్వహణ తీరును అడిగి తెలుసుకుంటూ బ్యాంక్ సాధించిన రికవరీ లు, సొంత డిపాజిట్లు, బ్యాంకు ప్రాపర్టీలు, లోనింగ్ పాలసీ, ఉద్యోగుల పని తీరు తదితర విషయాలపై సమీక్షంచి సమర్థవంతం గా చేపట్టుటకు దిశా నిర్దేశం చేశారు.బ్యాంక్ నిర్వహణ తీరు సమర్దవంతంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చట్ట ప్రకారం నిర్వహించాలని, బ్యాంక్ యొక్క పెర్ఫార్మెన్స్ ను పెంచుతూ పోవాలని, అదేవిధం గా బ్యాంక్ సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలని అన్నారు. సమావేశం అనంతరం నూతన సం.2026 సందర్భం గా బ్యాంక్ రూపొందించిన క్యాలెండర్ ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో హనుమకొండ డి సి ఓ సంజీవ రెడ్డి, జనగామ డి సి ఓ కోదండరాం, డి సి ఓ జయశంకర్ భూపాలపల్లి వాలు నాయక్, వరంగల్ డి సి ఓ నీరజ , బ్యాంక్ సి ఈ ఓ వజీర్ సుల్తాన్ డి పి ఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్‌లపై నిఘా ఉంచాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ జనవరి 06 (ప్రజా జ్యోతి)**
హనుమకొండ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండ ఉండేందుకు స్కానింగ్ సెంటర్ లపై పటిష్ట నిఘా ఉంచటంతో పాటు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో పి సి పి ఎన్ డి టి( గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం) జిల్లా మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథరిటీ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సమావేశంలో జిల్లాలో ఈ సంవత్సరం జరిగిన జననాలలో లింగ నిష్పత్తిఎలాఉంది,అమ్మాయిల సంఖ్య ఏ మండలాల్లో తక్కువగా ఉందనే అంశాలపై సమీక్షంచడం జరిగింది. వెయ్యి మంది బాలురులకు 925 మంది బాలికలు ఉన్నారని తెలుపగా అందుకు కారణాలను విశ్లేషించాలని, వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షమ, పోలీస్ శాఖలు దానికి అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. అలాగే అనుమానిత స్కానింగ్ సెంటర్ లపై పటిష్టమైన నిఘా ఉంచడమే కాకుండా డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని ఆదేశించారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ద్వారా మెడికల్ షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎంటీపీ కిట్ ల అమ్మకానికి సంబంధించిన రికార్డులను, డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లను పరిశీలించాలన్నారు. ముఖ్యంగా ఏఎన్ఎంలు,ఆశా లు, అంగన్వాడి కార్యకర్తలు అప్పటికే ఆడపిల్లను కలిగి ఉన్న గర్భిణీ స్త్రీలను, అలాగే మొదటి త్రైమాసికంలో నమోదు చేసుకున్న గర్భిణీ స్త్రీలను ఫాలోఅప్ చేయాలన్నారు. రేడియాలజిస్టులకు, గైనకాలజిస్ట్ లకు వర్క్ షాప్ నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన మాట్లాడుతూసురక్షతం కాని పద్ధతిలో గర్భస్రావాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించాలని, అలాగే పోక్సో కేసులలో బాధిత అమ్మాయిలను వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షమ శాఖ ఫాలో అప్ చేయాలన్నారు.ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ ఎ.అప్పయ్య మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన లేదా చట్ట వ్యతిరేకంగా అబార్షన్లు నిర్వహించినా 6300-030940 నెంబర్ కు తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఈ.వి.శ్రీనివాసరావు, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, జిల్లా స్త్రీ, శిశు సంక్షమ శాఖ అధికారి జయంతి, మాతా శిశు సంక్షమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా, డాక్టర్ నవీన్, డెమో వి అశోక్ రెడ్డి, ఎస్ వో ప్రసన్నకుమార్, పాల్గొన్నారు.

# సైబర్ మోసాల నివారణకు గ్రామీణ ప్రాంతాల్లో కళాజాత



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 06**
సైబర్ నేరాలకు గురికాకుండా ఉండేందుకుగాను ప్రజలను అప్రమత్తం చేస్తూ మంగళవారం పరుశురాంపల్లి నగరంపల్లి గ్రామాల్లో కళాజాత నిర్వహించారు. ప్రభుత్వ రంగ సంస్థ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రవేశపెట్టే పథకాలపై ప్రజలలో అవగాహనతో పాటు సైబర్ నేరాల బారిన పడకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కళాజాతాలో వివరించారు. నాబార్డ్ వారి ఆర్థిక అక్షరాస్యత నిధుల సౌజన్యంతో ఎఫ్ఎల్సి కౌన్సిలర్ ప్రేమ్ కుమార్ సారద్యంలో జాగృతి ఫౌండేషన్ విజయవాడలి వారి కళాజాత బృందాల ద్వారా గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని తెలియని వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వచ్చి లాటరీ తగిలింది, బంపర్ ఆఫర్ వచ్చింది, మీ అకౌంట్ లో అమౌంట్ జమ చేస్తాం అని మాయ మాటలు చెప్పి అకౌంట్ నెంబర్, పాన్ కార్డు నెంబర్, ఆధార్ నెంబర్, లాంటివి అడిగితే ఎట్టి పరిస్థితులలోనూ తెలియజేయవద్దని కళాజాతలో వివరించారు. ఈ కార్యక్రమంలో పరశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ నగరంపల్లి సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ ఉప సర్పంచ్ దంసాని శ్రీకాంత్ తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రాజేందర్ రెడ్డి బ్యాంకు అధికారులు కళాకారులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గానికి ఘనంగా సన్మానం



**శాయంపేట జనవరి 6 ప్రజా జ్యోతి :**
మండలంలోని సూర్యనాయక్ తండా గ్రామంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీ పాలక వర్గాన్ని మరియు పంచాయతీ కార్యదర్శినీ తెలంగాణ స్టేట్ ట్రైబల్ లీడర్ మాలోతు లింగు నాయక్ ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధికి నాయకత్వ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్‌తో పాటు పాలక వర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాలోతు లింగు నాయక్ మాట్లాడుతూ, ప్రజల ఆశలుఉఆకాంక్షలను ప్రతిబింబించేలా పాలక వర్గం పనిచేయాలని కోరారు. గ్రామ సర్పంచ్ లావుడియా రమ రవీందర్ నాయకత్వంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా సమిష్టి కృషి చేయాలని. సూచించారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలో రాజకీయ వివక్ష ఆరోపణలు

**ఎల్కతుర్తి జనవరి 06 (ప్రజా జ్యోతి)**



ఎల్కతుర్తి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ఆవరణములో నిర్వహించిన ముగ్గుల పోటీలో రాజకీయ వివక్ష చోటుచేసుకుందని మహిళా సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎల్కతుర్తి గ్రామానికి చెందిన నాలుగు వీవో గ్రూపుల నుంచి సుమారు 20 మంది మహిళలు పోటీలో పాల్గొనగా ఎల్కతుర్తి గ్రామం నుంచి ఒక్కరికీ కూడా హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి ముగ్గుల పోటీలో పాల్గొనే అవకాశం కల్పించలేదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు తమ ప్రతిభను సంబంధిత అధికారులు గుర్తించలేదని న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించాల్సిన ప్రభుత్వ అధికారులు కూడా నిర్లక్ష్యం చేశారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు మహిళల విషయంలో రాజకీయ కోణంలో కాకుండా ప్రతిభను ఆధారంగా చేసుకుని అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఇకనైనా ఇటువంటి వివక్ష పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు.

# పాత పెన్షన్ పునరుద్ధరించాలి

**టీఆర్టీఎఫ్ మండల అధ్యక్షుడు కుమారస్వామి**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 06**



కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టీఎఫ్) మండల అధ్యక్షుడు ఇజగిరి కుమారస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిఆర్టీఎఫ్ 2026 నూతన క్యాలెండర్‌ను ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షుడు ఇజగిరి కుమారస్వామి మాట్లాడుతూ.. సీపీఎస్ వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక నష్టానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పదవీ విరమణ చేసిన వారికి ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు ఎండి దిల్షాద్, ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి, జలంధర్, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, దేవేందర్, పీడి సరిత తదితరులు ఉన్నారు.

# మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### మండల కాంగ్రెస్ నాయకుడు చిటమట రఘు

ఏటూర్ నాగారం జనవరి 06 ప్రజాజ్యోతి



ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త పథకం తెచ్చిన.వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (వీబీ జీరామ్ జీ) 2026 ఏప్రిల్ అమలు చేయాలని కుట్ర.కూలీలకు అన్యాయం చేయాలనీ చూస్తే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతుంది.చిటమట రఘు మాట్లాడుతూ.పార్లమెంటులో ఆమోదం పొందిన ఈ చట్టంలో రాష్ట్రాలు ఆరు నెలల్లోపు దీని అమలుకు అనుగుణంగా విధివిధానాలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు ఈ కొత్త చట్టం రాష్ట్రాలకు తలనొప్పిగా మారింది. ఎంజిఎన్ఆర్ఇజి ఎస్ రాష్ట్రాల వాటా 10% అయితే అప్పుడు కేంద్ర ప్రభుత్వం 90% కలిపి ఉపాధి కూలోళ్లకు 266 పనులకు పేమెంటు చెల్లించేది. ఉపాధి హామీ పథకం కింద 266 పనులు చేపట్టేది.ప్రస్తుతం అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయా ఉపాధి హామీ పథకంతో పనులు ఉప్పెనల సాగాయి కష్టమైనా పరిమితి ఏమీ లేకుండా అవసరమైనా వారందరికీ పని కల్పించవలసి రావడం వారికి ఇచ్చే వేతనాల్లో 90% కేంద్రమే భరించడంతో రాష్ట్రాలు ఈ పథకం అమల్లో పోటీపడ్డాయి ఈ చట్టం కింద తొలుత అనుమతించిన పనులే కాకుండా పనికి అనుసంధానంగా ఉండేలా పనులు కొత్త పథకాలు పనులను రూపొందించుకున్నాయి ఉదాహరణకు ఉపాధి హామీ పథకం ప్రారంభంలో నీటి నిర్వహణ పనులు, ప్రభుత్వ అటవీ సామాజిక భూములకే పరిమితం అయింది తర్వాత క్రమంగా చిన్న సన్న కారు రైతుల భూముల్లో ఫారం ఫండ్ల నిర్మాణం భూమి చదును కార్యక్రమం గట్ల నిర్మాణం వంటి పనులను చేర్చారు ఉపాధి హామీతో అనుసంధానం తీసుకొని రైతుల భూముల్లో పండ్లతోటలు పెంపకానికి ఉద్యానవన శాఖ పథకం ప్రారంభించింది ఇక తొలుత గ్రామీణ లింకు రోడ్లకు మాత్రమే ఉపాధి హామీ అనుమతి ఉంటే క్రమంగా సిసి రోడ్లకు అనుమతి వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వాలు అనుసంధానం చేసింది. గ్రామపంచాయతీలు అంగన్వాడి భవనాలు మహిళా సమైక్య భవనాలు నిర్మించేలా చేసింది ఇలా రాష్ట్రంలో సుమారు 266 రకాల పనులు ఉపాధి హామీ అనుసంధానమై ఉన్నాయి. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్ గ్రామీణ్ (వీబీ జీ రామ్ జీ) చట్టంలో కేంద్ర ప్రభుత్వం వాటా 60% అయితే రాష్ట్ర ప్రభుత్వాలు 40% ఇచ్చి ఈ పథకాన్ని నడిపించవలసిందిగా కేంద్ర ప్రభుత్వము చూస్తున్నది కనుక రాష్ట్రాలపై ఆర్థికంగా చాలా భారము పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు.ఉపాధి హామీ పథకం కింద ఎక్కువగా పనులకు పోయేది గ్రామీణ ప్రాంతం నిరుపేద వారే ఉపాధి హామీ పథకం నిధుల్లో అత్యధికంగా చెల్లించేది రోజువారి కూలి వేతనాల కిందే ఆ మొత్తం వెళ్ళేది గ్రామీణ రోజువారి కూలీల ప్రజలకే అట్టి డబ్బులను వాళ్ల ఇండ్లలో దాచి పెట్టుకోరు 90% సొమ్మును బియ్యం కూరగాయలు ఇతర నిత్యవసర వస్తువులను కొనుగోలు చేస్తారు అంటే ఆ 90% సొమ్ము తిరిగి ఆర్థిక వ్యవస్థలోకి వచ్చేస్తుంది పారిశ్రామిక రంగం సేవల రంగం పనిచేయడానికి మొత్తం ఆర్థిక రంగం మందగమనం లోకి వెళ్లకుండా ఇది ఉపకరిస్తుంది మేధావులు అంటున్నారనీ అన్నారు కనుక పేర్లు మార్చే ప్రయత్నం ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని అన్నారు.

# విద్యుత్తు సమస్యల తక్షణ పరిష్కారానికే ప్రజా బాట

**విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్చూర్ నాయక్**

**గణపురంలో ఘనంగా ప్రారంభమైన ప్రజాబాట**

గణపురం ప్రజాజ్యోతి జనవరి 06

విద్యుత్ సమస్యల తక్షణ పరిష్కారం కొసమే ప్రజాబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్చూర్ నాయక్ అన్నారు మంగళవారం గణపురం మండల కేంద్రంలోని కొత్తపల్లి సమీపంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఆవరణలో ప్రజాబాట కార్యక్రమాన్ని గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలో మూడు రోజులపాటు విద్యుత్తు సమస్యల పరిష్కారం కొసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా బాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు .విద్యుత్ వినియోగదారులు రైతులు ఈ మూడు రోజుల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళితే సత్వరమే పరిష్కారం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని ముందుగా గణపురం గ్రామంలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు అదేవిధంగా గణపురం గ్రామంలో వ్యవసాయ వినియోగానికి సంబంధించి 3225 గృహవినియోగానికి సంబంధించి 7 7 6 8 గృహజ్యోతికి సంబంధించి 4469 సర్వీసులు ఉన్నట్లు వివరించారు. గృహ




జ్యోతిలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి సంబంధించి గృహ జ్యోతిలో లేనటువంటి వారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నమోదు చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో గణపురం ఎఈ వెంకటరమణ ఎఎఈ శ్రీనివాస్ ఎల్ ఐ రాధాకృష్ణ తోపాటు గ్రామ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున గౌడ్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా కోరె రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ గిరిబాబు ఎస్సై చల్ల రాజును కలిసిన సర్పంచ్ గణేష్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మల్లయ్యపల్లి గ్రామ సర్పంచ్ జాటోత్ గణేష్ ఆధ్వర్యంలో సర్పంచ్ గణేష్, ఉప సర్పంచ్ పొద్య రాజులు తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ గిరి బాబును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.అదేవిధంగా వెంకటాపూర్ మండలం ఎస్సై చల్ల రాజును మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు తహశీల్దార్ గిరిబాబుకు,ఎస్సై చల్ల రాజు ను వేర్వేరుగా శాలువాలతో సన్మానించారు.కార్యక్రమంలో మల్లయ్యపల్లి గ్రామ సర్పంచ్ జాటోత్ గణేష్,ఉప సర్పంచ్ పొద్య రాజు,అడవిరంగాపూర్ మాజీ సర్పంచ్ సామర్ల రాజ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 06**



గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన ఇడబోయిన పవునూరు చిన్నగట్టయ్య తల్లి ఇడబోయిన పెద్ద ఐలమ్మ మంగళవారం మృతిచెందగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి గ్రామ సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ ఉపసర్పంచ్ దంసాని శ్రీకాంత్ గ్రామ అధ్యక్షులు ఎడబోయిన సంతోష్ ఆవుల రాజయ్య ఎడబోయిన దేవేందర్ ఇడబోయిన రవి తదితరులు పరామర్శించారు.

## మిషన్ భగీరథ ప్రధాన పైపులైను కు మరమ్మతులు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 06**




గణపురం మండల కేంద్రంలోని ధర్మారావుపేటకు వెళ్లే ప్రధాన రహదారి మూలమలుపు వద్ద మంగళవారం గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. గత మూడు నెలలుగా మిషన్ భగీరథ ప్రధాన పైపులైను లీకేజీ తో నీరు వృధాగా పోతుండడంతో సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో మాట్లాడి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు మిషన్ భగీరథ సిబ్బంది మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్,కాంగ్రెస్ మండల అధికారి ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, బీసీ జేఏసీ నాయకులు బత్తిని శివశంకర్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అధికారుల్లో కదలిక

**గణపురం బస్టాండ్ మరుగుదొడ్లకు మరమ్మతులు ప్రారంభం**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 06**



ఆర్టీసీ అధికారుల్లో కదలిక వచ్చింది ఎట్టకేలకు గణపురం ఆర్టీసీ బస్టాండ్ మరుగుదొడ్లకు మరమ్మతులు ప్రారంభించారు. ఎమ్మెల్యే సొంత మండలంలో ప్రయాణికుల కష్టాలు పట్టని ఆర్టీసీ అనే శీర్షికన సూర్యలో ప్రచురితమైన కథనంతో ఆర్టీసీ డిఎం సింధు , బస్టాండు మరుగుదొడ్లను పరిశీలించారు. మంగళవారం జె ఆంజనేయులు ఆర్టీసీ డిప్యూటీ ఈ ఈ ఏ పరమేశ్వర్ ఏఈ ఎస్ మదూకర్ లు సందర్శించారు. మరుగుదొడ్ల పరిసరాల్లోని సెప్టిక్ ట్యాంకు మరమ్మతులు ప్రారంభించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేసి మరుగుదొడ్లను వాడుకలోకి తెస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, ఉప సర్పంచ్, ఓరుగంటి కృష్ణ గౌడ్, బీసీ జేఏసీ నాయకులు పోతర్ల మల్లికార్జున్ యాదవ్, సుంకరి సుధాకర్ రెడ్డి తంగళ్ళపెల్లి వెంకన్న శనిగరపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు మద్దతుగా అమ్మాపురంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

## గంగం నర్సింహా రెడ్డి నేతృత్వంలో వందలాది మంది కాంగ్రెస్‌లో చేరిక





**తరిగొప్పుల జనవరి 6 ప్రజాజ్యోతి**

ప్రజా పాలన, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై నర్మెట్ట మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా పాలన ప్రజల మనసులు గెలుచుకుంటుండటంతో ఈ చేరికలు జరిగాయి. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో, కొమురవెల్లి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ లో చేరికలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అమ్మాపురం గ్రామ సర్పంచ్ బోలగాని రేఖ బాపురాజు, వార్డు సభ్యులు కుంటి మల్లయ్య, ఆల్వాల అనిల్, పోలేబోయిన నరేష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుంటి రమేష్, ఇర్రి రాకేష్ రెడ్డి, ఇర్రి ధర్మా రెడ్డి, సాయబోయిన ఆంజనేయులు, నీలం యాదగిరి, యార పర్శరాములు తదితరులు పాల్గొని 200 మందికి పైగా కార్యకర్తలు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టాలను అర్థం చేసుకుని పాలన అందిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో అమలు చేస్తూ గ్రామాల ముఖచిత్రాన్ని మార్చుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని తెలిపారు. అమ్మాపురం ప్రజలు తీసుకున్న ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్టీపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత పాలనకు విసిగిపోయిన ప్రజలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని గమనించి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, రానున్న రోజుల్లో నర్మెట్ట మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకే తమ పూర్తి మద్దతు ఉంటుందని, గంగం నర్సింహా రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# యూరియా బుకింగ్ యాప్ జిల్లాలో విశేష స్పందన

**కేవలం 15 రోజుల వ్యవధిలోనే 1,15,972 యూరియా బ్యాగుల కొనుగోలు**

**యూరియా యాప్ రైతులకు భరోసా వ్యవసాయానికి బలమైన మద్దతు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి జనవరి 06 (ప్రజాజ్యోతి) :**

రైతులకు అవసరమైన యూరియాను పారదర్శకంగా, సమయానుకూలంగా అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ ద్వారా జనగాం జిల్లాలో యూరియా బుకింగ్, విక్రయ ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. యాప్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల్లో రైతుల నుండి విశేష స్పందన లభించిందని, యూరియా పంపిణీ వ్యవస్థ మరింత క్రమబద్ధంగా అమలవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయి గణాంకాలు ఇప్పటివరకు మొత్తం పి.పి.బి లు బుకింగ్ చేసిన రైతులు 35,505, మొత్తం యూరియా బ్యాగులు 1,15,972 బుకింగ్ చేయబడినవని, మొత్తం యూరియా బ్యాగులు విక్రయించబడినవి1,06,229, ప్రస్తుతం బుకింగ్‌కు అందుబాటులో ఉన్న బ్యాగులు 16,849 అని తెలిపారు. ఈ గణాంకాలు జిల్లాలో యూరియా సరఫరా, విక్రయాలు సాఫీగా, నియంత్రిత విధానంలో కొనసాగుతున్నాయని స్పష్టంగా సూచిస్తున్నాయన్నారు. యూరియా బుకింగ్ యాప్ పట్ల రైతాంగం సంతృప్తిగా ఉన్నారని, జనగాం జిల్లాలో కేవలం 15 రోజుల వ్యవధిలోనే రైతులు 1,15,972 యూరియా బ్యాగులను బుక్ చేయడం జరిగిందన్నారు. ఇందులో 1,06,229 బ్యాగులను రైతులు తక్కువ సమయంలోనే కొనుగోలు చేయడం జరిగిందని, ఇది యాప్ రైతులకు ఎంత సులభంగా ఉపయోగపడుతున్నదనే విషయాన్ని స్పష్టంగా చూపిస్తోందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యూరియాను సమతుల్యంగా పంపిణీ చేయడం జరుగుతోందని, ముఖ్యంగా జనగాం, దేవరుప్పుల, ఘనపూర్ (స్టేషన్), పాలకుర్తి, రఘునాథపల్లి, జాఫర్‌గఢ్ మండలాల్లో రైతులు యాప్ ద్వారా పెద్ద సంఖ్యలో బుకింగ్‌లు చేసుకున్నట్లు తెలిపారు. రైతులకు సమయం, ఖర్చు ఆదా వల్ల యూరియా పంపిణీ వ్యవస్థపై రైతుల విశ్వాసం మరింత పెరిగిందని అధికారులు తెలిపారు. జిల్లా యంత్రాంగం నిరంతరం యూరియా స్టాక్‌లు, బుకింగ్‌లు, విక్రయాలను పర్యవేక్షిస్తూ, ఎక్కడా కొరత లేకుండా రైతుల అవసరాలను తీర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## శ్రీరామ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో సర్పంచ్ దంపతుల పూజలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 06**



గాంధీనగర్ గ్రామంలోని శ్రీరామ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో సర్పంచ్ ఇంజపల్లి శ్రీనివాస్ సుజాత దంపతులు మంగళవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చందనం, తమలపాకులు దీప ధూప నైవేద్యలతో అభిషేక మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమాలను అర్చకులు వినయ్ నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బెక్కశీ స్వామి- అహల్య దంపతులు, మర్రి లింగమూర్తి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు అప్పాల శ్రీనివాస్, ఎడవెల్లి అన్వేష్, పొన్నశీ ఉదయ్, బూర సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నేతాజీ పాఠశాలలో 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 06**

గణపురం మండలంలోని బస్వరాజుపల్లి శ్రీ నేతాజీ పాఠశాలలో మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య యాదవ్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించామని 2026 లో కూడా తమ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తారని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు క్యాలెండర్లను అందజేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సారయ్య ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గొర్రెల మందపై కుక్కల దాడి

## ఎనిమిది గొర్రెలు మృతి



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 06**

గణపురం మండలంలోని లక్ష్మీరెడ్డి పల్లి గ్రామంలో వీధి కుక్కలు స్వైరవిహారం చేశాయి. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత గ్రామానికి చెందిన మొగిలి రాజయ్య అనే రైతు నివాసంలోని గొర్రెల పాకపై కుక్కల మంద దాడి చేసింది. పాక చుట్టూ ఉన్న ఫెన్సింగ్ పీకేసి లోపలికి ప్రవేశించిన కుక్కలు గొర్రెలను కొరికి చంపాయి. ఈ దాడిలో సుమారు ఎనిమిది గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. సుమారు రూ. 50 వేల ఆస్తి నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తనను న ఆదుకోవాలని బాధితుడు రాజయ్య కన్నీరుమున్నీరవుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి బాధితుడిని పరామర్శించారు. జరిగిన నష్టాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో కుక్కల బెడద పెరిగిపోతోందని, అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# తెలంగాణ తెచ్చిన..

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పాలనలో ఆడబిడ్డలు పుస్తెలతాడు తాకట్టు పెట్టి బతికే పరిస్థితి దాపురించిందని అన్నారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని అందుకే ఆయన నా తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిద్దాం అని అన్నారు. గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పనిచేయాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సర్పంచులు పెద్ద సంఖ్యలో గెలిచారనీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులు చేసినా, ఒత్తిడులకు గురిచేసినా పార్టీ కోసం నిలబడిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు తెలిపారు. జనగామ ర్యాలీ చూస్తే కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారనిపించిందనీ అన్నారు. ప్రజలు గులాబీ జెండాను చూసి చప్పట్లు కొడుతుంటే సంతోషం అనిపించిందనీ, కాళోజీ మాటలు గుర్తొచ్చాయనీ అన్నారు. కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారనీ, తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకున్నా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి కడియం రేవంత్ రెడ్డితో కలిశాడనీ విమర్శించారు. మాకు నిబద్ధత కలిగిన కార్యకర్తలు ఉన్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌడ ఐక్య సాధన సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**కొడకండ్ల, జనవరి 06 (ప్రజాజ్యోతి) :** గౌడ ఐక్య సాధన సమితి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి వెంకన్న గౌడ్, జిల్లా అధ్యక్షుడు తండా రమేష్ గౌడ్ లు కొడకండ్ల ఎస్ఐ చింతారాజు, ఏఎస్ఐ కత్తి రమేష్, కొడకండ్ల గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్, రామవరం గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ ల చేతుల మీదుగా గౌడ కుల పెద్దలు, సంఘ నాయకుల ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకుడు సీనియర్ జర్నలిస్టు బాల్నె వెంకటేష్ గౌడ్, కొడకండ్ల గౌడ సొసైటీ అధ్యక్షుడు దేశగాని శ్రీశైలం గౌడ్, గోపా జిల్లా నాయకుడు దేశగాని నాగరాజుగౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మెట్ట శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకుడు పనస చంద్రమౌళి గౌడ్, గిరగాని కార్తీక్ గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నర్మట శేఖర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పనస శ్రీనివాస్ గౌడ్, దండంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఏడునూతల సొసైటీ అధ్యక్షుడు ఎలుకట్టే సోమయ్య గౌడ్, నరసింగాపురం సొసైటీ అధ్యక్షుడు కప్పల లింగయ్య గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ఎలికట్టే కిషన్ గౌడ్, మండల కార్యదర్శి రంగు భిక్షం, మండల ఉపాధ్యక్షుడు కప్పల శ్రీనివాస్ గౌడ్, పల్లె సోమయ్య గౌడ్, అనపురం మధు గౌడ్, నూనె ముంతల మనోహర్ గౌడ్, కోల నరేష్ గౌడ్, పల్లె ఉప్పలయ్య గౌడ్, ఏడునూతుల సొసైటీ ఉపాధ్యక్షుడు దాసగొని వెంకన్న గౌడ్, దాసగాని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించిన

### సర్పంచ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి




**చెన్నారావుపేట జనవరి 6 ( ప్రజాజ్యోతి):** చెన్నారావుపేట కోసవాడ కి చెందిన నాగపురి ఎల్లయ్య అనారోగ్య కారణంతో మృతి చెందగా స్థానిక పార్టీ నాయకత్వం ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని సహాయంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రెండవ వార్డ్ నెంబర్ ఉప్పుల రాజు రాధిక, మాజీ ఎంపీటీసీ మాదాసి కుమారస్వామి, ముల్క సాంబయ్య, అడప అశోక్, రాయరాకుల శ్రీకాంత్, చాపర్తి వంశీ దోనికల రమేష్,రొడ్డ కుమారస్వమి గొట్టే రమేష్, మేకల కృష్ణ, మైదా మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్




**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 06 (ప్రజాజ్యోతి) :** జనగామ మున్సిపాలిటీ పరిధిలో కోర్టు సమీపంలో నిర్మాణంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల పాఠశాల భవన నిర్మాణ పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, తరగతి గదుల ఏర్పాటు, భద్రతా ప్రమాణాలు, తాగునీరు, శానిటేషన్ సదుపాయాలు, విద్యుత్ వసతులు తదితర అంశాలను ఆయన సమగ్రంగా సమీక్షంచారు. మిగిలిన పనులను నిర్దేశిత గడువులో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బాలికల విద్యకు అవసరమైన మౌలిక వసతులు అత్యంత ప్రాధాన్యత కలిగినవని, నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా, విద్యార్థులకు సురక్షతమైన, అనుకూలమైన వాతావరణం కల్పించేలా భవనాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ, ఎంపీడీవో, ఎంఈఓ, ఏఈ పంచాయతీ రాజ్, సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# ఏబీవిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వట్టిపల్లి గణేష్, దేశగాని సాయి తేజ





**నగామ జిల్లా ప్రతినిధి జనవరి 06 ( ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలు హైదరాబాద్ లోని శంషాబాద్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ రాష్ట్ర మహాసభలలో జనగామ జిల్లా నుండి ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వట్టిపల్లి గణేష్, దేశ గాని సాయి తేజను, నియమిస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావుల కృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ మాట్లాడుతు గణేష్,విసాయి తేజ ఇద్దరు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఉంటూ అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, ఏబీవీపీ సైతాంతిక నిర్మాణంలో క్రియాశీలగా పని చేసినందున రాబోయే రోజుల్లో ఏబీవిపి ని మరింత బలోపేతం కు కృషి చేస్తారని ఆశిస్తూ వారిద్దరినీ రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకున్నామని అన్నారు. నూతనంగా ఎన్నికైన గణేష్, సాయి తేజలకు రాష్ట్ర అధ్యక్షుడు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గణేష్, సాయి తేజ లు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గంలోకి చోటు కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణన్న కి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. తమ ఎన్నికలకు సహకరించిన ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్ కి రాష్ట్ర నాయకుడు తోట హృతిక్ సాయి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు నూతనంగా ఎన్నికైన ఇరువురికి జనగామ జిల్లా ఏబీవీపీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.

# కాఫేడ్ సంస్థ ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ విద్యా కార్యక్రమం



**వాజేడు, జనవరి 06, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు ఆశ్రమ పాఠశాలలో కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ‘మాక్ పార్లమెంట్‘ విద్య కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించి విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించారు. విద్యార్థులు లోక్ సభలో చర్చలు ఎలా జరుగుతాయి, స్పీకర్ పాత్ర ఏమిటి అనే అంశాలను విద్యార్థులు కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష నేతల ప్రసంగాలతో పాత్రలు పోషించారు. దేశ సమస్యలపై మంత్రులు ఎలా సమాధానం ఇస్తారు, బిల్లులను ఎలా ప్రవేశపెడతారు, ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలకు సంబంధిత మంత్రులు ఇచ్చే వివరణలు, సభా మర్యాదలు పాటించడం వంటి విధివిధానాలను విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పేరూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గొడ్డె సరోజిని పాల్గొని మాట్లాడుతూ కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో చైతన్యం నింపడం అభినందనీయమని, విద్యార్థుల్లో భయం పోయి సభలో మాట్లాడే ధైర్యం, నాయకత్వ లక్షణాలు, రాజ్యాంగ అవగాహన, దేశ పరిపాలన ఎలా సాగుతుందో ప్రాథమిక అవగాహన కల్పించారని, వాక్చాతుర్యం, ఎదుటివారి వాదనను గౌరవిస్తూనే తమ గలాన్ని ఎలా వినిపించాలో విద్యార్థులు నేర్చుకున్నారని, అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బద్రి మాట్లాడుతూ కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్థురాజు ఆదేశాల మేరకు ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులతో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థు జీవితంలో ధైర్యంగా ఉండాలని, ఇష్టంగా చదవాలని, మంచి ఆలోచన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, శరత్, కాఫేడ్ సంస్థ కోఆర్డినేటర్ లు గోంది హనుమంత్, కామేష్, యానిమేటర్ లు నరేష్, ఇందిర, ఉష, పద్మ భాస్కర్, రమాదేవి, స్వరూప, సుజల, ప్రసాద్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాలని ప్రాథమిక పాఠశాను సందర్శించిన సర్పంచ్



**రాయపర్తి జనవరి 6 ప్రజాజ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనిలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం రాయపర్తి సర్పంచ్ ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలోని పరిసరాలను పరిశీలించిచారు. పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు త్రాగు నీరు, మరుగుదొడ్లు పనితీరు పరిశీలించారు. మధ్యాన్న భోజనం పరిశుభ్రంగా అందించాలనిఉపాధ్యాయులకు సూచించారూ.పాఠశాల పరిసరాలలో అసౌర్యాల గురించి సర్పంచ్ కి ఉపాధ్యాయులుతెలియజేయగా వాటిని త్వరగా పరిష్కరిస్తానని సర్పంచ్ హామి ఇచ్చారు. విద్యార్థుల సంఖ్య పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని,నావంతు బాధ్యతగా సహకారం అందిస్తానని తెలిపారు . పాఠశాలలో విద్యార్థులంతా అట్టడుగు స్థాయి విద్యార్థులను వారికి ప్రాథమిక పాఠశాలలోనే నైతికవిలువలనుపెంపోందించాలి ఆమె ఉపాధ్యాయులను కోరారు. పాఠశాలలను సందర్శించిన సర్పంచ్ వార్డ్ సభ్యులను పాఠశాల సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు పీరని రాజబాబు పాఠశాల ప్రధానోపాధ్యుడు ప్రసాద్ రావు,ఉపాధ్యాయినిలు ఝాన్సీ,నాగమణి తో పాటు గ్రామ ప్రజలు ఐత యాకుబ్ ఐత దాసుబాబు మరియు ఐత గౌరీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది వసతి ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా ఎస్పీ

- జాతర బందోబస్తు కోసం వచ్చే సిబ్బందికి తగిన వసతులు కల్పించాలి
- సిబ్బందికి కల్పించే వసతులలో అలసత్వం వహించరాదని ఆదేశించిన జిల్లా ఎస్పీ
- జాతర కు ప్రజల రాక పోకలు పెరిగిన నేపథ్యంలో త్వరితగతిన ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో మేడారం మహా జాతర – 2026 దగ్గర పడుతున్న నేపథ్యంలో మహాజాతర బందోబస్త్ కోసం వచ్చే సిబ్బంది కోసం చేసే వసతి ఏర్పాట్లపై ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ పోలీస్ అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..జాతర తేదీలు దగ్గర పడుతున్నందున ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలనిఅధికారులను ఆదేశించారు. సిబ్బందికి తగిన వసతులు కల్పిస్తే వారు పూర్తి స్థాయిలో నిబద్ధతగా పని చేసే అవకాశం ఉందని, అందువల్ల వారికి కల్పించే వసతులలో నిర్లక్ష్యం పాటించరాదని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ములుగు ఓఎస్డీ శివం ఉపాధ్యాయ,ఏటూరు నాగారం ఏఎస్పి మనన్ బట్, ములుగు డిఎస్పీ రవీందర్, ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అటవీ శాఖ కార్యాలయం ప్రారంభం

### డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్

**ఏటూర్ నాగారం జనవరి 6 ప్రజా జ్యోతి :** ఏటూరునాగారం డివిజనల్ ఆఫీస్ పునర్ నిర్మాణం పనులు పూర్తి కావడంతో మళ్ళీ తిరిగి అటవీ శాఖ కార్యాలయాన్ని డీఎఫ్ఓ. డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ రాహుల్ కిషన్ జాదవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ రమేష్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ సమస్యల పరిష్కారాం కోసమే ప్రజా బాట


### సర్పంచ్ సారయ్య




**రాయపర్తి జనవరి 6 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మైలారం సెక్షన్ వెంకటేశ్వర పల్లి లో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో సర్పంచ్ సారయ్య మరియు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ టెక్నికల్ రాంబాబు మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా వినియోగదారులుకు విద్యుత్ యొక్క భద్రత గురించి వివరిస్తూ వ్యవసాయ భాయి వద్ద ఐరన్ స్టార్టర్ బాక్సులు ఉండకుండా మరియు సర్వీస్ వైర్లకు నక్కులు లేకుండా ఉండేలా చూసుకోవాలని స్టార్టర్లు ఆన్ చేసే టైం లో ఏదైనా టెస్టర్ తో ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని వివరించినాడు ఈ కార్యక్రమంలో మరియు విద్యుత్ శాఖ ఏ డి ఈ నటరాజ్ సబ్ ఇంజనీర్ ముజాఫర్ జే ఎల్ ఎం శ్రీను దయాకర్ సురేందర్ సందీప్ వెంకన్న పురుషోత్తం ఈ కార్యక్రమంలో భాగంలో లైన్ కింద చెట్లు కొట్టడం లూస్ లైన్ లాగడం చేయడం జరిగినది గ్రామ ప్రజలు కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# సర్పంచుల చేతుల్లోనే బహుజన వాద భవిష్యత్తు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జనవరి 6:** పెద్దపల్లి జిల్లాకు చెందిన సుమారు వందమంది సర్పంచులను మంగళవారం రోజున మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ బి. చంద్రకుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచులకు పంచాయతీరాజ్ చట్టంలోని ముఖ్య అంశాలు, పరిపాలన బాధ్యతలు, మతసామరస్య, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను వివరించారు. జస్టిస్ చంద్రకుమార్ చెప్పారు, సర్పంచుల చేతుల్లోనే బహుజన వాద భావజాలం పల్లెల వరకు విస్తరిస్తుందని, సర్పంచులు ప్రేమతో గ్రామ ప్రజల కోసం విధానాలను అమలు చేయాలి. ఆరోగ్య కారణాలతో మహిళా సర్పంచులు సమావేశాలకు రాకపోయినా, వారి పదవీ ప్రమాదం లేదు అని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంధ వేణి సునీత, జిల్లా కాపు సంఘం నాయకులు, సర్పంచులు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# టీఎన్జీవోఎస్ యూనియన్ చిట్యాల తాలూకా కార్యవర్గసమావేశము





**టేకుమట్ల జనవరి 6 ప్రజాజ్యోతి న్యూస్:.** టీఎన్జీవోఎస్ చిట్యాల యూనిట్ అధ్యక్షులు అడగాని సాంబశివరావు ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రం రైతు వేదికలో సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరుగు రవికుమార్ హాజరైనారు. వారు మాట్లాడుతూఉద్యోగులకు రావలసిన పెండింగ్ డిఏ లను వెంటనే ప్రభుత్వము రిలీజ్ చెయ్యాలని. ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కలిపించి హెల్త్ కార్డు లను ప్రవేశ పెట్టాలి,పంచాయతీ సెక్రటరీ ల యొక్క సమస్యలను వారికి రావలసిన పెండింగ్ బిల్లులను విడుదల చెయ్యాలి,పెండింగ్ బిల్స్.. సరెండర్ లీవ్, మెడికల్ బిల్స్, జిపిఎఫ్ వెంటనేరిలీజ్చెయ్యాలి,ఎన్ఆర్ఈజీఎస్ఉద్యోగులకుపేస్కేల్అమలుచెయ్యాలి,రైతువేదికలనిర్వహణ ఖర్చులు మరియు సిబ్బందినినియమించి ఏఈఓ లకు రైతువేదిక వద్ద ఇబ్బందికల్గకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకువాలని ఈ సమావేశము లో తీర్మానం చెయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి ఏ. దశరథరామరావు, అసోసియేట్అధ్యక్షులు కే.సురేందర్ రెడ్డి, చిట్యాల తాలూకా కార్యదర్శి రమణ కుమార్,కోశాధికారి ప్రేమ్ కుమార్,మూడు మండలాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణ టీచర్స్ యూనియన్ముత్తారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం

**ముత్తారం జనవరి ,06 (ప్రజా జ్యోతి):** తెలంగాణ టీచర్స్ యూనియన్ టి .టి. యు, ముత్తారం మండల అధ్యక్షులుగా ప్రాథమిక పాఠశాల కాజిపల్లిలో విధులు నిర్వహిస్తున్న వి. అనిల్ కుమార్ ని, ప్రధాన కార్యదర్శిగా ప్రాథమికోన్నత పాఠశాల సీతంపేటలో విధులు నిర్వహిస్తున్న ఫిలిప్ ప్రసాద్, ఉపాధ్యక్షులు గా ప్రాథమిక పాఠశాల జిల్లెల్లపల్లి లో పనిచేస్తున్న తిరుపతి, మహిళా ఉపాధ్యక్షురాలిగా ప్రియాంక ని నియమిస్తున్నట్లు జిల్లా టీచర్స్ యూనియన్ అధ్యక్షులు కుల్ల రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మన్సూర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మండల అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని, ప్రభుత్వానికి ఉపాధ్యాయుల గళం బలంగా వినిపించే విధంగా తెలంగాణ టీచర్స్ యూనియన్ను ముందుకు నడిపిస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షమం, అలాగే విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా, మండల సంఘం నాయకులకు, ఉపాధ్యాయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.





## ఆహ్లాదకరమైన కుమ్మరికుంట పార్కు ఎక్కడ పార్కు పచ్చదనపు పరిమళాలు ఎక్కడ

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్

**నర్సంపేట జనవరి 6 (ప్రజా జ్యోతి).:**
నర్సంపేట ఆహ్లాదకరమైన కుమ్మరికుంట పార్కు నిర్మాణం చేపడతామన్న హామీ ఏమైంది మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమాధానం చెప్పాలని, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు. కుమ్మరికుంట పార్కు స్థలాన్ని పరిశీలించి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోనీ కుమ్మరికుంట చెరువును దాదాపు రూ..3.50 కోట్లతో 14 ఎకరాల విస్తీర్ణలో ఆహ్లాదకరమైన పచ్చని కుమ్మరికుంట పార్కును నిర్మాణం చేస్తామన్న హామీ నిధులు ఏమైన్నాయో నర్సంపేట ప్రజలకు సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని ప్రశ్నించారు,200 కోట్లతో నర్సంపేటను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానని కలర్ ఫోటోల ద్వారా బ్రోచర్ రిలీజ్ చేసిన నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులు ఎందుకు చేపట్టలేదో సమాధానం చెప్పాలన్నారు అనేక హామీలతో పదేండ్లు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఐదేళ్లు సివిల్ సప్లై శాఖ చైర్మన్ గా ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న మీరు ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు ఇవ్వలేకపోయారు,దళితులకు మూడెకరాల భూమి ఎందుకు ఇయ్యలేకపోయావు, ఇంటికి ఒక ఉద్యోగం ఎక్కడ ఎటుపోయింది, కేజీ టు పీజీ ఉచిత విద్యా ఎవ్వరికీ ఇచ్చావు ఎక్కడ ఇచ్చావు, ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో హామీలు, వాటినన్నిటిని కప్పిపుచ్చుకోవడానికి నేడు ప్రజా ప్రభుత్వంలో శాసనసభ్యులు దొంతి సారాధ్యంలో అభివృద్ధి చెందుతున్న నర్సంపేటను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లలోనే అభివృద్ధి చేస్తే లేదని అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని మా నాయకుడు స్థానిక శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి పై రాజకీయ లబ్ధికోసం విమర్శించడం తగదన్నారు, మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై కమిషన్లు తీసుకుంటున్నారంటూ ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మేము సూటిగా సవాల్ విసురుతున్న మా నాయకుడు ఎక్కడైనా ఒక్క రూపాయి కమిషన్లు తీసుకున్నట్టు నిరూపిస్తే మేం దేనికైనా సిద్ధమని అన్నారు,కమిషన్ల పేరుతో దండాల పేర్లతో, భూ దండాల పేర్లతో, దండుకున్నది మీరు మీ నాయకత్వం అనే విషయాన్ని మరవద్దన్నారు,స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నేతృత్వంలో నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్న విషయాన్ని మరోమారు గుర్తు చేస్తున్నాము 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి పేదల ఆత్మగౌరవాన్ని పెంచాం,పదేండ్ల మీరు ఇవ్వని రేషన్ కార్డులు, మేము అధికారంలోకి రాగానే నూతన రేషన్ కార్డులను ఇచ్చి పేదలకు సన్నబియ్యం అందించి పేదల ఆకలి తీరుస్తున్నాం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం,500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం,మహిళలకు తోడ్పాటుకు ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు,పెట్రోల్ బంకులు,ఆర్టీసీ బస్సులు,వడ్డీలేని రుణాలు,ఇచ్చింది ఇస్తోంది మేము కాదా,ఏకకాలంలో రైతులకు 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్, ఆరోగ్యశ్రీ వైద్యాన్ని10 లక్షలకు పెంపు, వంటి అనేక పథకాలను అమలు అందిస్తుంది మా ప్రభుత్వం కాదా నియోజకవర్గానికి 1000 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి అందులో 608 కోట్లుకు నిధులు తీసుకొచ్చి సీఎం రేవంత్ రెడ్డి చే శంకుస్థాపనలు చేయించిన ఘనత మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కీ దక్కుతుందన్నారు,



అంతే కాకుండా నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, నేడు మున్సిపల్ శాఖ ద్వారా నర్సంపేటకు 59 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి ఉత్తర్వులను తుసుకోచ్చింది మా నాయకుడు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కాదా అని అడుగుతున్నాము, అంతే కాకుండా మా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పై ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ బడా నేతలు, చోటామోటా నేతలు ప్రెస్ మీట్ ల ద్వారా మాట్లాడుతూ వారి తాతగారైన పెండెం కట్టయ్య పేరు చెప్పుకొని రాజకీయాలు చేయడం తప్ప మీకు రాజకీయ ప్రస్తావనే లేదంటూ వారి వయస్సు గురించి మాట్లాడడం జరిగింది, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఏనాడు వారి తాతగారి పేరు చెప్పుకొని రాజకీయాలు చేయలేదు అనే మాటను వారికి గుర్తు చేయదలుచుకున్నాం, వారి తాత ఆశయాలతో మా నాయకుడు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నాయకత్వాన్ని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో 2014లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికై, పట్టణ ప్రజలకు అనేక సేవలను అందించి 2018 జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వారి సతీమణిని పెండెం లక్ష్మరామానంద్ ని కౌన్సిలర్ గా గెలిపించుకొని చేస్తున్న సేవలను గుర్తించిన మా నాయకుడు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వారి వద్ద ఉన్న పీసీసీ పదవిని పెండెం రామానంద్ కి ఇవ్వడం జరిగిందన్నారు, రాజకీయానికి వయస్సుకు ఏం సంబంధం మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ బడా నేతలు ఒకవైపు నిలిస్తే, పట్టణ ప్రజలు మాలాంటి సామాన్య కాంగ్రెస్ పార్టీ నాయకుల వైపు నిలిచి దాదాపు 5వేలకు పైగా మెజారిటీ పట్టణ ప్రజలు ఇచ్చారని గుర్తు చేశారు, రాజకీయాల్లో చిన్న పెద్ద వయస్సును చూసి వారికి రాజకీయాల్లో పదవులను కట్టబెట్టే నాయకుడు కాదు మా నాయకుడు నాలాంటి యువకులకు నియోజకవర్గస్థాయిలో పదవులను ఇచ్చి ఎంతోమంది యువకులకు సర్పంచులుగా అవకాశాలను కల్పించి వారిని సర్పంచులుగా గెలిపించుకున్న గొప్ప నాయకుడు ప్రజా నాయకుడు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గురించి మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు, నియోజకవర్గ ప్రజలు మీకు పదెండ్లు అధికారాన్ని కట్టబెడితే పట్టణాన్ని అభివృద్ధి చేయకుండా శిలాఫలకాలు వేసి అభివృద్ధి చేయకుండా పారిపోయిన మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని నర్సంపేట పట్టణానికి మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ప్రశ్నిస్తున్నాము..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుడు కొర్ర రాహుల్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గద్ద అఖిల్, మహమ్మద్ సల్మాన్,యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య గణేష్, మందుల గణేష్,వంగ ప్రేమ్, చిగురు అరుణ్,సాయి,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు..

## అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యాలి

### - మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు లింగమల్ల సడవలి రావు

**మహాముత్తారం,జనవరి 6. ప్రజాజ్యోతీ :**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు మహాముత్తారం మండలంలో తక్షణమే ప్రారంభించాలని బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు లింగమల్ల సడవలిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదోడి సొంతింటి కల నెరవేరేదెన్నడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇంకా ఎంతకాలం ఇల్లు ఇవ్వకుండా జాప్యం చేస్తారని ప్రభుత్వాన్ని దుయ్యబట్టాడు. మహాముత్తారం మండల కేంద్రంలో అనేకమంది పూరి గుడిసెలలో పరదాలు కట్టుకొని నివసిస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు నిజమైన అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు. ప్రజాపాలన ప్రభుత్వమని నాయకులు చెప్పుకోవడం కాదని ప్రజలు చెప్పుకోవాలని విమర్శించారు. మహాముత్తారం మండలంలో తక్షణమే ఇందిరమ్మ ఇండ్ల జాబితా ప్రారంభించాలని అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశాడు.

## వెనుజులపై అమెరికా దురాక్రమణ దారుణం

### ట్రంపు నియంతృత్వ పెత్తందారి పోకడలను వ్యతిరేకించాలి

### ఎంసిపిఐ(యు) పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్

**చెన్నారావుపేట జనవరి 6 ( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండల కేంద్రంలో స్వతంత్ర దేశమైన వెనుజులపై అమెరికా అత్యంత పాశవీకంగా దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు మదురోను ఆయన భార్యను బంధించి న్యూయార్క్ తీసుకురావడం దారుణమని ఇలాంటి చర్యలను ప్రపంచ శాంతి కోరుకునే ప్రతి ఒక్కరు తీవ్రంగా వ్యతిరేకిస్తూ అన్నారు. ఈరోజు ఎం సి పి ఐ (యు) పార్టీ ఆధ్వర్యంలో వెనిజులపై అమెరికా నియంతృత్వ దాడిని ఖండిస్తూ మాట్లాడుతూ జన్ను రమేష్ లాటిన్ అమెరికా దేశాలపై పెత్తనం చెలాయించేందుకు అమెరికా నియంతృత్వ పద్ధతుల్లో దాడులు నిర్వహిస్తూ ఆయా దేశాల సంపదను కొల్లగొట్టడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందని ఈ క్రమంలో వెనుజులా దేశంలో లభ్యమయ్యే చమురు బంగారం సహజ సంపదను తమ ఆధీనంలో తీసుకురావడానికి అకస్మాత్తుగా దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడైన మదురో నో ఆయన భార్యను అత్యంత కిరాతకంగా బంధించి న్యూయార్క్ తీసుకురావడం ప్రజాస్వామ్యానికి ప్రపంచ శాంతికి గొడ్డలి పెట్టు లాంటిదని ఆందోళన వ్యక్తం చేశారు. వెనిజులా స్వతంత్ర దేశంగా సోషలిస్టు భావాలతో సమానత్వం స్వేచ్ఛ పద్ధతుల్లో ఎదుగుతున్నదని మన దేశానికి సైతం 10% చమురును అందిస్తున్నదని అలాంటి వెనుజులా దేశం పై అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్ కుటిల నీతితో వెనిజులా దేశాన్ని తన స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు కుట్ర పన్నడం అన్యాయమని సామ్రాజ్యవాద దేశ దేశమైన అమెరికా పెత్తందారి పోకడలతో ప్రపంచ శాంతిని విచ్ఛిన్నశీ చేస్తూ యుద్ధాల పేరుతో దేశాలను అధోగతి పాలు చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు వెనుజులాకు అండగా నిలబడాలని మోడీ ప్రభుత్వ సైతం వెనుజుల ప్రజలనుద్దేశించి ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



## తెలంగాణ ఉద్యమ కళాకారు ల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ ఎల్లన్న

**పాలకుర్తి జనవరి 06/ ప్రజా జ్యోతి/**
మండల కేంద్రంలోని నల్ల నరసింహులు విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్ష వాల్ పోస్టర్ల ను ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం విడుదల చేయడం జరిగినది. అనంతరం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ ఎల్లన్న మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమ కళాకారులు ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని, నేటి వరకు ఉద్యమకల



అధికారులు ఎలాంటి ఫలితం ఆశించలేదని తెలిపారు. ఈనెల 20న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ తెలంగాణ ఉద్యమకారుల పోరు దీక్షలు తెలంగాణ 33 జిల్లాల నుండి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని దీక్ష ను విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో షాపల్లి రమేష్, అందే సోమయ్య, డప్పు సోమేశ్, డప్పు సునీల్, ఉద్యమ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి పై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## న్యాయం చేయాలని తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం

**రాయపర్తి జనవరి 6 ప్రజా జ్యోతి :** మా భూమిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కావాలని మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం బాధితుడు పసన మధు అందించిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడు పసన మధు కథనం ప్రకారం సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. శివరామపురం(ఆర్ అండ్ ఆర్ కాలనీ) లోని సర్వే నెంబర్ 177, 175, 195 లో అన్ని పత్రాలు సరిగా చూసుకొని డీ ఏ సర్వే చేయించుకుని 26.5 ఎకరాల భూమి కొనుగోలు చేసినామని తెలిపారు. కావాలని కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తు ఇబ్బందులకుగురిచేస్తున్నారని తెలిపారు. గతంలో నాలుగు సార్లు సర్వే చేసినామన్నారు. అందులో ప్రభుత్వ భూమిని కలుపుకున్నారని తమపై కావాలని బురదచల్లే ప్రయత్నాలు చెయ్యడం సరికాదన్నారు. ఈ భూమిలో కొంత మచ్చ ఉమారాణి కొనుగోలు చెయ్యగా ఆమె భర్త ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావడం తో ఆయన పేరును లాగి బదనాం చేసే ప్రయత్నం చెయ్యడం సరికాదన్నారు. ఎలాంటి సంబంధం లేని వారిని ఇందులోకి లాగడం విచారకరం అన్నారు. ఎ విధమైన అక్రమాలు జరగనప్పటికీ తమను మానసికంగా ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. గతంలో నాలుగు సార్లు భూమిని కొలిపించిన తాము మరోసారి కొలిపించేందుకు




సైతం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కావాలని ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు సాగించడం సరికాదన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ శ్రీనివాస్ కు విన్నవించుకున్నారు. ఏడీ సర్వే కు పంపించి సర్వే చేయించాలన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని అక్రమాలు జరిగినట్లు తెలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# సంఘం కోసం కృషి చేస్తాం

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 6,** మండల ఫోటో, వీడియోగ్రాఫీ సంఘం అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అధ్యక్షులు చింతల రమేష్, కోశాధికారి మాచర్ల సంజీవ్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ప్రధాన కార్యదర్శి కట్కూరి రమేష్, మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కోశాధికారి మాచర్ల సంజీవ్, బయ్యగాని సందీప్ లకు శాలువతో ఘనంగా సత్కరించి స్వీట్ల పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. సంఘం అభివృద్ధి కోసం సభ్యులంతా ఏకమై అభివృద్ధికి సహకరిస్తే ఎల్లవేళలా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండి రాజు, ప్రచార కార్యదర్శి సరిగోమ్ముల రాజేందర్, పుల్ల రవితేజ, మెరుగు మహేందర్, టేకు రవి,



ఆరేపల్లి లక్ష్మణ్ ,టేకు సతీష్, బండి రాజు, గుర్రపు తిరుపతి, పుప్పాల నరేష్, సిరంగి ప్రశాంత్, మియాపురం రాజేంద్ర చారి, కొల్లూరి అశోక్, మేదరి సునీల్, నరేందుల రాజు, నోముల కిరణ్, ఈరవేణి సాంబయ్య, కట్కూరి రాజు, కండి రమేష్, చిన్నల సాయి కృష్ణ, సకినాల రాకేష్, చిన్నమల్ల అనిల్ కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజా బాట

**చెన్నారావుపేట జనవరి6( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలంలోని జోజిపేట నారాయణ తండాలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలపై పరిష్కారం కొరకు ప్రజా బాట అనే నినాదంతో గ్రామంలోకి వెళ్లి గ్రామ సర్పంచ్ లావుడియా చందు అధ్యక్షతన ప్రజలకు అవగాహన కల్పించిన విద్యుత్ అధికారులు డి ఈ తిరుపతి ఏఈ సంపత్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు విద్యుత్ సమస్యలపై ఎలాంటి ఇబ్బందులు కలిగిన విద్యుత్ అధికారులకు తెలియపరచాలని విద్యుత్ తీగలకు కరెంట్ వైర్స్ తలగించి అలాంటి తెలియకుండానే ముట్టుకుంటే విద్యుత్ షాక్కు గురై ప్రమాదం ఉందని అలాగే హిటర్లు కరెంట




పోయి లు వాడుకునేవారు జాగ్రత్త వహించాలని విద్యుత్ అధికారులు ప్రజలకు సూచించారు ఇదేతాధికారులకు తెలియకుండా హెూల్స్ ఎకడము కానీ ట్రాన్స్ఫార్మర్ల కాడికి వెళ్లడం వాటిని చూడడం లాంటివి చేయడం వలన విద్యుత్ ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉందని ఇలాంటి విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది కొమ్మాలు వెంకన్న మహేష్ దినేష్ భద్రయ్య రాజు రవి తదితరులు పాల్గొన్నారు

# తరిగొప్పుల ఎంపీడీఓ ను సన్మానించిన సర్పంచ్ ల ఫోరం


**తరిగొప్పుల ప్రజాజ్యోతి జనవరి 6 :** జనగామ జిల్లా డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి ఆదేశాల మేరకు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి సూచనలతో, తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో, తరిగొప్పుల మండలంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో తరిగొప్పుల మండల కేంద్రానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ లావణ్య ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో



ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, మాన్సింగ్ తండా గ్రామ సర్పంచ్ కత్తుల కొమురయ్య, తరిగొప్పుల గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి, పోతారం సర్పంచ్ అంజయ్య, భోజ్యా తండా సర్పంచ్ సుగుణ బీమా నాయక్, నర్సాపూర్ గ్రామ సర్పంచ్ కొంద్ర తార కుమార్, జాల్బాయ్ తండా సర్పంచ్ అలపతి, తరిగొప్పుల మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కాల్వ రాజు, మండల జనరల్ సెక్రటరీ పింగిలి ఇంద్రారెడ్డి, దామెర జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా నిషేధం

**చిట్యాల ( ప్రజా జ్యోతి) జనవరి 6,** చైనా మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి భక్తులకు మానవ ప్రాణాలకు ముప్పు కలిగించే చైనా మాంజా వినియోగంపై ప్రభుత్వం నిషేధం విధించినట్లు ఆయన అన్నారు రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చైనా మాంజాను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని గుర్తు చేశారు.



# మర్యాద పూర్వకంగా కలిసిన అనిల్ యాదవ్



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 6,** జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గొర్రె అనిల్ యాదవ్ మంగళవారం పోలీస్ స్టేషన్ లోని సీఐ మల్లేష్ యాదవ్ ఎస్సై శ్రావణ్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం మండలంలోని యాదవ సంఘం సమస్యల గురించి తెలిపారు. వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి జూన్నాల వివేక్ 9పాక గ్రామ అధ్యక్షులు ఉమ్మనవేన రాజకుమార్ బాబు అనిల్ తదితరులు ఉన్నారు


# షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధం




**టేకుమట్ల జనవరి 6 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్లమండలంలోని వెల్లంపల్లి గ్రామంలో దార శంకర్ పద్మ దంపతులు కుటుంబ సభ్యులందరు కూలి పనికి వెళ్లగా మధ్యాహ్నశీ వారి పూరి గుడిసె కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల గుడిసె అంటుకోగా అటుగా వెళుతున్న గొర్లకాపరిగద్దలకిష్టయ్య చూసిఅరసికేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకునే లోపేగుడిసెలోఉన్నటువంటి బట్టలు బియ్యం రెండు తులాల బంగారం 20 తులాల వెండిపట్టీలు70 వేల నగదురూపాయలు ఇతరత్రా సామాన్లు పూర్తిగాకాలిపోనాయి. వారి కుటుంబం రోడ్డున పడింది ప్రభుత్వం స్పందించిఆకుటుంబాన్ని ఆదుకోవాలనిగ్రామ ప్రజలు తెలిపారు.

# కోతుల బెడద లేకుండా చేస్తున్న సర్పంచ్

**టేకుమట్ల జనవరి 6 ప్రజాజ్యోతి న్యూస్ :** .మండలంలోని రామకృష్ణాపూర్(టి) గ్రామం లో నిత్యం కోతులు ఇండ్లల్లోకి చొరబడి ఏదో ఒక వస్తువులుఎత్తకపోవడం కోతుల దాడిలో ఏంతోమందిగాయాలపాలైనారు. అది గమనించిన గునిగంటి రజని మహేందర్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మమ్ములను గ్రామ ప్రజలు సర్పంచిగా ఎన్నుకుంటే కోతుల బెడద లేకుండా చేస్తామని హామీ ఇచ్చినారు.అదేవిధంగాసర్పంచిగాఎన్నుకున్న గ్రామ ప్రజలకు మాట ఇచ్చినప్రకారం మంగళవారం రోజున గ్రామంలోకి రెండు కొండెంగలనుతీసుకువచ్చారు.కొండేంగలతో కోతుల బెడద లేకుండా చేస్తున్నందుకు గ్రామ ప్రజలు సర్పంచ్ రజిని మహేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.





# నర్సంపేటకు 59కోట్ల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**సీఎం రేవంత్ రెడ్డి,మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసిన**

**పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**



**నర్సంపేట జనవరి 6 (ప్రజా జ్యోతి) :**
నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి 59కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించిన సందర్భంగా నర్సంపేట వరంగల్ రోడ్డు కూడలి వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య పాలాభిషేకాలు చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రివర్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా నర్సంపేట అభివృద్ధి కొరకై 59 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయిస్తూ మున్సిపల్ శాఖ ద్వారా ఉత్తర్వులు తీసుకువచ్చిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కి నర్సంపేట తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, అదే విధంగా మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మేం అభివృద్ధి చేసిన్నాము మేము నిధులు తీసుకొచ్చినామని చెప్పుకుంటున్న విషయాన్ని నర్సంపేట పట్టణ ప్రజలు గమనిస్తున్నారు అని ఆలోచించాల్సిన అవసరం ఉందని ఎందుకంటే 40 కోట్ల నిధులు తెచ్చామని చెప్పుకునే మీరు 2018 నుండి మొన్న వరకు మీ పార్టీకి సంబంధించిన వాళ్లే నర్సంపేట మున్సిపాలిటీకి చైర్మన్ గా కొనసాగారు, మీరు కూడా ఐదేండ్లు ఎమ్మెల్యేగా కొనసాగారు మీ ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉందన్నా విషయం మరిచిపోవద్దని 40 కోట్ల నిధులు తెచ్చామని చెప్పి దొంగ జీవోలను తెచ్చి నర్సంపేట ప్రజలను మోసం చేసిన దుర్మార్గ వ్యక్తులు మీరు. శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మీ చేతగానితనంతో మీరు తెచ్చిన నిధులు అంటున్నారని, పదేండ్లలో మీరు చేస్తున్న అభివృద్ధికి ఎవరు అడ్డుపడింది అని మేము అడ్డుపడ్డామా అని ప్రశ్నించారు మీ డ్రామాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని, చేసేది చెప్పే, చెప్పేదే చేసే నాయకుడు మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల వినోదసాంబయ్య, గంధం నరేందర్, మేరుగు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాసి రవి, పంబి వంశికృష్ణ, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ అయూబ్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ భాయ్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు బయ్యారపు అఖిల్, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి నూనె పద్మ, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడేపు రమ, గద్ద జ్యోతి, కొంకిస అరుణ, బాణాల ప్రసన్న, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, నాంపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య18 వ డివిజన్ ఇన్చార్జి లక్కర్స్ రమేష్ పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, మాజీ వార్డు సభ్యులు గండి గిరి, నాడెం నాగేశ్వర్లు, 17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర వెంకటేశ్వర్లు, నాగెల్లి సారంగం, చింతల కార్తీక్ రెడ్డి, వేల్పుల కృష్ణ, గద్ద వెంకటేశ్వర్లు, గద్ద అఖిల్, దేశి సాయి పటేల్, మహమ్మద్ సల్మాన్, కాట అఖిల్, సాంబరాజు సుమంత్, తదితరులు పాల్గొన్నారు..

# నేల మన సంపద దాన్ని కాపాడుకోవడమే మన భవిష్యత్తు భద్రత

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి జనవరి 06 (ప్రజాజ్యోతి) ::**
నేల ఆరోగ్య పరిరక్షణ, పంట దిగుబడుల పెంపు, భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించాలనే లక్ష్యంతో మోడల్ స్కూల్, చౌడారం లో స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భూమి మనకు ఇచ్చిన అపారమైన వనరులలో నేల అత్యంత ముఖ్యమైనదని నేల సారాన్ని కాపాడినప్పుడే వ్యవసాయం సుస్థిరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అధికంగా రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల నేల కాలుష్యం పెరిగి, నేలలోని సహజ సూక్ష్మజీవులు నశిస్తున్నాయని తెలిపారు. నేల సార పరీక్ష చేయించుకోవడం ద్వారా అవసరమైన పోషకాలను మాత్రమే వినియోగించవచ్చని, దీని వల్ల పంట దిగుబడులు పెరగడమే కాకుండా నేల కాలుష్యం కూడా తగ్గుతుందని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ పొలాల నుండి లేదా పరిసర రైతుల పొలాల నుండి నేల నమూనాలను సేకరించాలని, అలాగే ఈ అంశాన్ని తమ తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు వివరించిన నేల నమూనా సేకరణ విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. నేల సంరక్షణపై వ్యవసాయ శాఖ అధికారులు విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ అధికారులు విద్యార్థుల నమోదు, డిజిటల్ శిక్షణ ఈ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్‌లో భాగంగా 50 మంది విద్యార్థులను స్కూల్ సాయిల్ హెల్త్ కార్డు లాగిన్‌లో నమోదు చేశారు. ఈ



విద్యార్థులు తమ పొలాల నుండి లేదా సమీప పొలాల నుండి నేల నమూనాలను సేకరించనున్నారు. నేల నమూనా సేకరణలో పాటించాల్సిన డోస్ అండ్ డోంట్స్ ను వివరంగా తెలియజేశారు. సేకరించిన నమూనాలను సాతి యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులను నేల ఆరోగ్య అవగాహన దూతలుగా తీర్చిదిద్దుతూ, వారి ద్వారా రైతు కుటుంబాల్లో శాస్త్రీయ నేల నిర్వహణ పద్ధతులపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, సహాయ జిల్లా విద్యాశాఖ అధికారి సత్యమూర్తి, ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్లు వెంకటరమణ, తేజస్వి, మండల వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుధీర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్, అనిల్ పాల్గొన్నారు.

# నాడు షెడ్డుకే పరిమితం
# నేడు ప్రజా సేవలో పునరంకితం

**ఏటూరునాగారం గ్రామ పంచాయతీలో మార్పు మొదలైంది!**



**ఏటూర్ నాగారం జనవరి 06 ప్రజా జ్యోతి :**
గత రెండేళ్లుగా మూలనపడి, తుప్పు పడుతున్న పంచాయతీ ట్రాక్టర్లకు మోక్షం లభించింది. మన ఏటూరునాగారం గ్రామ సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయంతో గ్రామ పారిశుధ్య వ్యవస్థలో కొత్త ఊపిరి పోయబడబోతోంది. గత రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో నిధులు లేక రిపేర్ల వల్ల ట్రాక్టర్లు ఆగిపోవడంతో గ్రామంలో చెత్త సేకరణ భారంగా మారింది. ప్రజల ఇబ్బందులను గమనించిన సర్పంచ్ cగ్రామ శుభ్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదుc అని తెగేసి చెప్పిన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత - లక్ష్మణ్ బాబు అన్నారు.

# కస్తూర్బా విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**-దాతల సహకారంతో దుప్పట్లు పంపిణీ చేసిన సమాజ సేవకుడు పులి రాజశేఖర్**

**-పేద పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు..**

**స్థానిక సర్పంచ్ పేర్ల లలిత-రమేష్ యాదవ్**

**సంగెం,జనవరి06,(ప్రజాజ్యోతి):**
రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు దుప్పట్లు ఇవ్వాలని ఉద్దేశంతో దాతల సహకారంతో సమాజ సేవకుడు పులి రాజశేఖర్ సంగెం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల 60 మంది విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ నీలిమ అధ్యక్షతన సమాజ సేవకులు పులి రాజశేఖర్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాలికలకు అవసరమైన దుప్పట్లను అందించడం ద్వారా వారి ఆరోగ్యం,భద్రత పట్ల తన బాధ్యతను చాటుకున్నారని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సంగెం సర్పంచ్ పెర్ల లలిత-రమేష్ యాదవ్,ఉపసర్పంచ్ రాజు హాజరై దుప్పట్లను బాలికలకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలిత మాట్లాడుతూ..పులి రాజశేఖర్ సేవాభావాన్ని కొనియాడుతూ సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని ఆకాంక్షంచారు. పేద పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని,దాతల సహకారంతో చేపడుతున్న ఈ సేవలు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కందకట్ల కళావతి నరహరి,కుంటపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఏనపోతుల గోవర్ధన్,వార్డ్ మెంబర్ గుండేటి సునీత,చిట్టిమల్ల విజయ్ కుమార్,కంది భరత్ జగదీష్ పెండ్లి రాజు, యాకలక్ష్మ,కస్తూర్బా పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి కరాటే స్కూల్ గేమ్స్‌కు ఎంపికైన విద్యార్థిని సన్మానించిన జిల్లా విద్యాధికారి




**ఏటూర్ నాగారం జనవరి 06 ప్రజా జ్యోతి :** ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఏటూరునాగారం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి వసంత విశాల్ సాయి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే స్కూల్ గేమ్స్ పోటీలలో స్వర్ణ పతకం సాధించి, జాతీయ స్థాయి కరాటే స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి సిద్ధార్థ్ రెడ్డి విశాల్ సాయిని శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే మండల విద్యాశాఖాధికారి కొయ్యడ మల్లయ్య , ప్రధానోపాధ్యాయులు శ్రీ సాంబశివరావు కరాటే కోచ్ శ్రీ ఎం.డి. హుస్సేన్ ,ములుగు జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎండి. అబ్బు గారు కార్యక్రమంలో పాల్గొని విశాల్ సాయిని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నట్టల నివారణ మందుల పంపిని చేసిన సర్పంచ్

### నట్టలను నివారించుకున్నట్లు అయితే జీవాలు ఆరోగ్యంగా ఉంటాయి



**టేకుమట్ల జనవరి 6 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్లమండలంలోని ఆరెపల్లి గ్రామంలో మంగళవారంజీవాలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిని కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆరెపల్లి గ్రామ సర్పంచ్ కుర్రె మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. అనంతరం వారుమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి లభించే ఉచిత నట్టల నివారణ మందులను గొర్రెల మేకల పెంపక దారులుసద్వినియోగం చేసుకొని సకాలంలో గొర్రెలకు మేకలకు కడుపులో నట్టల మందునువేసినట్లయితే జీవాలను అనేక రోగాల నుండి రక్షించుకోవచ్చునని రైతులకు సూచించినారు. జీవాలకు పశు వులకు కానీ ఏదైనా వ్యాధి సోకినట్లయితే సంబంధిత పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ పశు వైద్యులను సంప్రదించి తగిన చికిత్సచేయించుకోవాలని సూచించినారు. అలాగే పశుసంపద సహాయకులు దాసరి శంకర్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారిగొర్లకుమేకలకుక్రమంతప్పకుండానట్టలమందునుత్రాగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నిమ్మల బిక్షపతి,గొర్రెల మేకల పెంపకదారులు భాష బోయిన రాజయ్య,కుర్రె వీరయ్య,మూడెత్తుల సదయ్య,గజ్జి చిన్న మల్లయ్య,వంగ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాగన్న గూడెంలో విద్యుత్తు, భద్రతపై ప్రజా బాట

### సర్పంచ్ ఆకుల శోభ నారాయణ




**రాయపర్తి జనవరి 6 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాగన్న గూడెం గ్రామ సర్పంచ్ ఆకుల శోభ నారాయణ అధ్యక్షతన మంగళవారం ప్రజాబాట కార్యక్రమం నిర్వచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ ఈ శ్రీధర్ వినియోగదారులుకు విద్యుత్ యొక్క భద్రత ,వ్యవసాయ భాయి వద్ద ఐరన్ స్టార్టర్ బాక్సులు ఉండకుండా మరియు సర్వీస్ వైర్లకు జయింట్స్ లేకుండా ఉండేలా చూసుకోవాలని స్టార్టర్లు ఆన్ చేసే టైం లో ఏదైనా టెస్టర్ తో ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని వివరించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎక్స్ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి రాగన్న గూడెం గ్రామ ప్రజలు మరియు విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ విక్రమ్ ఎస్ ఎల్ ఐ రవీందర్ ఎల్ ఐ కిషన్ ఎల్ ఎం వెంకన్న ఈ ఎల్ ఎం రవీందర్ భీమ , ప్రవీణ్ ,మహేష్ ,రమేష్, రామకృష్ణ ,రవి ,ప్రభాకర్ ,సారయ్య ఈ కార్యక్రమంలో భాగంలో లైన్ కింద చెట్లు కొట్టడం లూస్ లైన్ లాగడం చేయడం జరిగినది గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## స్టేట్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఏటూర్ నాగారం జనవరి 06 ప్రజా జ్యోతి** ఏటూర్ నాగారం మండల కేంద్రంలో స్టేట్ టీచర్స్ యూనియన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి చేతుల మీదుగా గోడ క్యాలెండరు, స్టిక్కర్ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ, జిల్లా విద్యా ప్రగతి లో ఉపాధ్యాయులు నిబద్ధత తో ఉన్నత ప్రమాణాల తో పనిచేయాలని రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 100% పలితాలు సాధించేలా ప్రణాళిక తో ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఏటూరు నాగారం,కన్నాయిగూడెం మండల విద్యాశాఖ అధికారులు కొయ్యడ మల్లయ్య, వాసం సాంబశివరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవి వీరభద్రం, మండల అధ్యక్షుడు అడప రాజేందర్, ప్రధాన కార్యదర్శి వంకుడోత్ రాంబాబు ,క్వాలిటీ కోఆర్డినేటర్ శ్యాం సుందర్ రెడ్డి ,సెక్టోరియల్ అధికారులు అర్షం రాజు, గుళ్ళపెల్లి సాంబయ్య,జిల్లా అడిషనల్ జనరల్ సెక్రటరీ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు ఉట్నూరి రాంబాబు, ఫైనాన్స్ కమిటీ మెంబెర్స్ జయ శ్రీ, సులోచన జిల్లా నాయకులు పోతు రాజశేఖర్, మండల ఉపాధ్యక్షులు సుమన్ ,రాకేష్ సురేష్,తదితర ఉపాధ్యాయుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అడవిగన్న ములుగు పాట ఆవిష్కరణ సభను విజయవంతం చేయండి

### - హాజరుకానున్న ప్రముఖ రచయితలు కళాకారులు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని పత్తిపల్లి రోడ్డు రామాలయం టెంపుల్ గ్రౌండ్ లో ఈనెల 8 గురువారం జరగనున్న అడవిగన్న ములుగు పాట విడుదల సభను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థి మేధావులు ఉద్యమకారులు ప్రజా కుల సంఘాల,వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై పాటను విని గాయకులను ఆశీర్వదించి కళలను ప్రోత్సహించాలని కోరారు. ప్రకృతి పర్యాటకం విప్లవ నేపథ్య చరిత్ర కలిగిన ములుగు నేపథ్యన్ని గుర్తు చేస్తూ స్థానిక కళాకారులు పాడిన మొట్టమొదటి ములుగు జిల్లా పాట రిలీజ్ ఈవెంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చరిత్రను నిర్మాణాలను వెలికి తీయడం చరిత్రను రికార్డు చేయడం చరిత్రను ప్రపంచానికి పరిచయం చేయడం కళాకారుల బాధ్యత. ఈ నేపథ్యంలోనే ఇంత విలువైన ములుగు జిల్లాను పాట ద్వారా ప్రపంచానికి పరిచయం చేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని,గీత రచయిత శరత్ చంద్ర గడ్డం రచించిన ఈ పాటను 8 మంది స్థానిక కళాకారులు పాడగా దీనికి భరత్ మేకల వినసొంపైన సంగీతం సమకూర్చారు. కళాకారుల సంఘ అధ్యక్షుడు గోల్కొండ బుచ్చన్న మాట్లాడుతూ..తిరుగుబాటు గుణమున్న ములుగు గడ్డ మీద ఉన్న కళాపోషకులు కళాభిమానులు అందరూ ఈ పాటను ఆదరించాలని,జిల్లా కేంద్రంలో 8న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరార. ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారులు రాగుల శంకర్, గోల్కొండ బుచ్చన్న,పొలెపాక యాకయ్య,రహీమోద్దీన్,రేలా కుమార్,మోతె రమేష్,పత్తి పల్లి రాజేందర్,పాట నిర్మాత కోరె అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మండల అధికారులను మర్యాద పూర్వకంగా కలిసిన బాల్నాయక్ తండ సర్పంచ్

### భూక్య శ్రీదేవి సమ్మయ్య



**రాయపర్తి జనవరి 6 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బాల నాయక తండా సర్పంచ్ భూక్య శ్రీదేవి సమ్మయ్య , గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మంగళవారం పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి తో కలసి మండల అధికారులు తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ కిషన్, ఎస్సై ముత్యం రాజేందర్ లను వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మండల అధికారులు తాసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎం పి డి ఓ కిషన్, ఎస్సై ముత్యం రాజేందర్ లు సర్పంచిభూక్యా శ్రీదేవి సమ్మయ్య దంపతులను ఆబినందించి ఘనంగా సన్మానించారు. ఆనంతరం అధికారులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారని అధికారులు వారిని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్ నాయక్ తండ ఉప సర్పంచ్ భూఖ్య వీరన్న, భూక్య సురేష్, యాకూబ్, దేవేందర్, సూర్యం, వెంకటేష్, రామన్న, జుమ్మిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం మహిళా కాంగ్రెస్ కృషి చేయాలి



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 06 ( ప్రజాజ్యోతి) :** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలుచుకున్నారని, రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం మహిళా కాంగ్రెస్ మరింత కృషి చేయాలని మహిళా కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిర ఆధ్వర్యంలో మంగళవారం డిసిసి కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అపర్ణ , జనరల్ సెక్రటరీ శ్రీలత రెడ్డి, సెక్రటరీ అరుణ, స్టేట్ సెక్రటరీ వంగాల కళ్యాణి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షమ పథకాలను ఇంటింటికి తీస్కుళ్లడంలో మహిళా కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. త్వరలో అన్ని కమిటీలను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ మున్నీ బేగం, జిల్లా జనరల్ సెక్రటరీ సక్కుబాయి, బ్లాక్ అధ్యక్షురాలు జక్కుల అనిత, మండల అధ్యక్షులు కాముని జయ, మాలతి రెడ్డి, కొయ్యడ శోభ, వార్డు మెంబర్స్ అండాలు, నవనీత, ధనలక్ష్మ, కడకంచు లక్ష్మ, సుజాత, కోమలత, అరుణ, పలువురు మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

### పాల్గొన్న బిజెపి పార్టీ జిల్లా ఇన్చార్జ్ కొండపల్లి శ్రీధర్ రెడ్డి



**వర్ధన్నపేట, జనవరి 6, ప్రజా జ్యోతి :** రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంగళవారం వర్ధన్నపేట పార్టీ కార్యలయం లో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ పార్టీ వరంగల్ జిల్లా ఇన్చార్జి కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతు, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన సర్పంచ్ మరియు వార్డు మెంబెర్ ల గెలుపు హర్షనీయం, అట్టడుగు స్థాయి నుండి బూత్ స్థాయి వరకు ప్రతి యొక్క కార్యకర్త కష్టపడాలి,ఈ గెలుపు రేపటి విజయానికి నాంది, ఇదే విదంగా రేపు రాబోయే రోజుల్లో వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఇంతకు రెట్టింపు ఉత్సాహం తో ప్రతి ఇంటికి తిరిగి దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి ఫలాలు, సంక్షమ పథకాలు, వికసిద్భావతులు గ్రామీణ అభివృద్ధి మరియు ఉపాధి కొరకు ఖచ్చితమైన హామీలు నెరవేర్చడం, గ్రామాల అభివృద్ధి, పీఎం సడక్ యోజన లని అనేక కార్యక్రమాల గురించి ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చెయ్యాలి అన్నారు ఈ కార్యక్రమంలోవర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు శ్రీ కొండేటి శ్రీధర్ , బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మరియు మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు ,మాజీ శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్సీ డా టీ రాజేశ్వర్ రావు మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు పాల్గొన్నారు. వారితో వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి వర్ధన్నపేట మండల అధ్యక్షులు కొండేటి అనిత, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాది తిరుపతి రెడ్డి,మాజీ జడ్పీటీసీ గజ్జెల శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు మైస రాము,రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, వర్ధన్నపేట మండల కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి రెడ్డి, ఉపసర్పంచ్ రాయపురం కుమారస్వామి,జిల్లా ఎస్సీ మోర్చా ఇంచార్జి రామిండ్ల బాబురావు, మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దురి రాజ్ కుమార్, వడ్లకొండ మణిదీప్,పర్వతగిరి మండల అధ్యక్షులు చీమల బిక్షపతి,కిషన్ మోర్చా కర్కా సోమిరెడ్డి, మల్లెపాక అనిల్, ఎంపీ అనిల్, వెలమకంటి గిరిప్రసాద్, కొండేటి బాబు, ఆడుపా రాజు, వినోద్, కొండేటి శివ, విష్ణు,బొంత రవి, మహంతి, రాష్ట్ర మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఆరోగ్యాకర సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

### మండల అభివృద్ధి అధికారి వేదవతి




**పాలకుర్తి జనవరి 06/ ప్రజా జ్యోతి /** విలువలు దిగజారు తున్న నేటి సమాజంలో అన్ని సమాజిక వర్గాలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది మెరుగైన సమాజాన్ని రూపొందించ డంలో ఉపా ధ్యాయుల పాత్ర కీలకమని మండల అభివృద్ధి అధికారి వేదవతి తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల విద్యు శాఖఅధికారి పోతుగంటి నరసయ్య ఆధ్వర్యంలో డి టి ఎఫ్ నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. అనంతరం ఎంపీడీవో వేదవతి మాట్లాడుతూ ఉపాధ్యాయు లు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాడంలో ముందుంటారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నిబ ద్దత,సామాజిక బాధ్యత తో ముందుకు సాగుతున్న డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీఫ్ జిల్లా అధ్యక్షులు ఎండీ శరీఫ్, మండల అధ్యక్షులు చిదురాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవగిరి సూర్యప్రకాష్, మండల బాధ్యుల కమలాకర్, అశోక్, మెహరున్నిసా, విజేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అడుగులు



**వర్ధన్నపేట, జనవరి 6, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట పట్టణ ప్రజల చిరకాల కోరికైన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన కసరత్తు వేగవంతమైంది. స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ నాయకులు వర్ధన్నపేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి నేతృత్వంలో పార్టీ నాయకులు మంగళవారం మండల తాహశీల్దార్ విజయ్ సాగర్ ని కలిశారు. ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ (భూసేకరణ) ప్రక్రియపై తాహశీల్దార్ తో నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ స్పందిస్తూ ఆసుపత్రికి అవసరమైన స్థలాన్ని గుర్తించామని, దానికి సంబంధించిన సమగ్ర నివేదికను ఇప్పటికే ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు కి అందజేశామని వివరించారు. ఈ సందర్భంగా అనిమిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఈ ఆసుపత్రిని మంజూరు చేయించారని తెలిపారు. భూసేకరణ నివేదిక సిద్ధమైనందున, అతి త్వరలోనే ప్రభుత్వ అనుమతులు రానున్నాయని, అనంతరం వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్, పులి శ్రీనివాస్ గౌడ్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, బెజ్జం పాపారావు, విలాసారపు వెంకట్, చింత మురళి తదితరులు.

# నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు అందించడం నేరం

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

**వరంగల్, జనవరి 06(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు అందించే ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా బి సాంబశివరావు అన్నారు. మంగళవారం నెక్కొండలోని ఉపేందర్ ప్రైవేట్ ఆసుపత్రిని డీఎం అండ్ హెచ్ఓ ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్పిటల్లో నిర్వహిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ లేకుండా వివిధ రకాల సేవలు అందిస్తున్న ఆసుపత్రి యజమాన్యమును ప్రశ్నించి తగిన చర్యలు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం తీసుకుంటామని హెచ్చరించినారు. ఈ మధ్య ప్రైవేట్ ఆసుపత్రులలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ జరుగుతున్నట్లు బృణహత్యలు చేస్తున్నట్లు పత్రికలలో ప్రచారం జరుగుతున్నది. అలాంటి ప్రైవేటు ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ మరియు పి సి పి ఎన్ డి టి ఆక్ట్ ప్రకారం ముందుగా పర్మిషన్ తీసుకొని దానికి సంబంధించిన గైనకాలజిస్ట్ రేడియాలజిస్టులు మాత్రమే గర్భములో ఉన్న పిండం యొక్క స్థితిని తెలుసుకోవడానికి, సమస్యలు ఉంటే సరిచేయడానికి మాత్రమే ఉపయోగించాలని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసి భృణహత్యలు చేసినట్లయితే వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కొరకు ఎవరు ప్రోత్సహించిన తల్లిదండ్రులు అంగీకరించిన పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు శిక్షకు అర్హులని, వారిపైన చట్ట ప్రకారము చర్యలు తీసుకోవడానికి పోలీస్ శాఖను రెవెన్యూ శాఖను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తామని తెలిపినారు. నెక్కొండ పట్టణంలో వరంగల్ జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రి నిర్వహిస్తున్న యజమాన్యం ముందుగా పర్మిషన్ తీసుకొని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం ఎస్టాబ్లిష్ చేసి సేవలందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

